RNI NO TGTEL/25/A3369

సమస్త ప్రక్షాళనం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 193 ఎడిటర్ : జె. భాస్కర్, బుధవారం 11-11-2026 పేజీలు : 04 వెల : 2/-

షేక్ హసీనాకు మరణశిక్ష తప్పదు



2లో

- ఆమెకు మరో ఛాన్సే లేదు' - బంగ్లాదేశ్ గవర్నమెంట్
- షేక్ హసీనాకు కొత్త పాస్‌పోర్టు లేదా ప్రయాణ పత్రాలు జారీ చేసే అవకాశం లేదని బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ప్రాసిక్యూటర్ పేర్కొన్నారు.



2లో

రాజీవ్ గాంధీ దారుణ హత్య ఫోటోను ఇప్పటి వరకు చూడలేదు

- తన భర్త రాజీవ్ గాంధీ హత్య తర్వాత ఆయన మృతదేహం చిత్రాన్ని ఇప్పటివరకు చూడలేదని సోనియా గాంధీ వెల్లడించారు.
- తన ఆత్మకథ బిలాంగింగ్‌లో ఈ విషయాన్ని తెలిపారు.

ఏ హోదాకు వెళ్లినా మన గతాన్ని మర్చిపోవద్దు

– నూతన డీఎస్పీలతో సీఎం రేవంత్ రెడ్డి

– శిక్షణ పూర్తి చేసుకున్న 112 మంది డీఎస్పీలతో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు.



ఏ హోదాకు వెళ్లినా మన గతాన్ని మరిచిపోవద్దని నూతన డీఎస్పీలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. మనం వచ్చిన నేపథ్యం మరిచిపోతే మన హోదాకు న్యాయం చేయలేమన్నారు. రాష్ట్ర భవిష్యత్తును రాబోయే 30 ఏళ్లు ఎలా నడిపించాలో నూతన డీఎస్పీల చేతుల్లోనే ఉందన్నారు. అధికారుల నిర్ణయాలే ప్రభుత్వ పనితీరుకు గీటురాయిగా మారతాయని పేర్కొన్నారు. పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 112 మంది డీఎస్పీలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, భద్రత సలహాదారు శివధర్ రెడ్డి, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పది మంది డీఎస్పీలు అరాచకంగా వ్యవహరించినా రాష్ట్రంలో సరైన పరిపాలన లేదనే ఆరోపణలు వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆ సందర్భంలోనే శాంతి భద్రతలు క్షీణించి అవినీతి పెరిగిందనే ఆరోపణలు కూడా రావొచ్చన్నారు. పోలీసులు సరిగా విధులు నిర్వర్తిస్తే ప్రభుత్వ ప్రతిష్ఠ మరింత పెరుగుతుందన్నారు.

బాధితులను కూర్చోబెట్టి సమస్యలు వినండి

పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితులను కూర్చోబెట్టి ఓపికగా మాట్లాడితే సగం సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్నో అవాంతరాలు, సంక్లిష్ట పరిస్థితులను దాటుకొని ఉద్యోగాలు సాధించిన యువ అధికారులు తమ నేపథ్యాన్ని మర్చిపోకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. 112 మంది డీఎస్పీల నియామకాన్ని తమ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా చేపట్టిందని కొందరు తప్పుడు ఆరోపణలు చేసినా సుప్రీంకోర్టులో న్యాయవాదులను పెట్టి అభ్యర్థులకు అండగా నిలబడ్డామని రేవంత్ గుర్తుచేశారు.

నూతన డీఎస్పీలతో సీఎం రేవంత్ రెడ్డి

ప్రస్తుత రోజుల్లో పోలీసులకు సైబర్ క్రైమ్ అతిపెద్ద సవాల్ అని, వీటితోపాటు డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై ప్రధానంగా దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. సైబర్ క్రైమ్, ఫోరెన్సిక్ విభాగాల్లో ఆసక్తి ఉన్న డీఎస్పీలను విదేశాలకు పంపి శిక్షణ ఇప్పిస్తామన్నారు. డీఎస్పీలు ఫిట్‌నెస్ విషయంలో రాజీపడొద్దని సూచించిన సీఎం 'బెల్ట్ లూజ్ అయిన పర్వాలేదు కానీ టైట్ కాకూడదు' అని సరదాగా వ్యాఖ్యానించారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన


గతంలో గ్రూప్-1 నియామకాల ప్రక్రియ చాలా ఆలస్యంగా జరిగేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాటి ప్రభుత్వ నిర్ణయాలు, నిర్లక్ష్యం చాలా మందికి తీరని నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతలు చేపట్టాక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి, నియామక ప్రక్రియ చేపట్టినట్లు

మిగతా 2లో

ఇసుకాసురుల ఇష్టారాజ్యం

- వేల్పూరులో యథేచ్ఛగా ఇసుక దందా
- వే బిల్లులు లేకుండానే యాక్షన్ ప్లాన్...
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- తెర వెనుక అధికార పార్టీ నేతలు
- అక్రమార్కులకు వంతపాడుతున్న యంత్రాంగం
- వేల్పూర్ మండలం వెంకటాపూర్‌లో అక్రమ తవ్వకాలు!

హైదరాబాద్ : నిజామాబాద్ జిల్లాలో ఇసుక దందా యథేచ్ఛగా సాగుతున్నది. అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే ఇదంతా కొనసాగడం గమనార్హం. పోలీసులు, రెవెన్యూ అధికారుల పరోక్ష మద్దతుతో పెద్ద ఎత్తున ఇసుక దందా కొనసాగుతోంది. బాల్కొండ నియోజకవర్గంలో ఏ వాగునూ వదిలి పెట్టకుండా ఇష్టానుసారంగా తవ్వకాలు చేస్తుండడంతో భూగర్భ జలాలకు పెను ప్రమాదం ఏర్పడింది. భీమ్‌గల్‌లో ఈ తరహాలోనే ఇసుకను తవ్వుతున్న అక్రమార్కులను యంత్రాంగం అడ్డగించడం లేదు. పైగా అడ్డు తగిలిన వారిపై దాడులకు తెగబడుతూ వ్యవస్థకే ఇసుకాసురులు సవాల్‌గా నిలుస్తున్నారు.




2

రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపే అబుదాబి భేటీ లక్ష్యం



2లో

- అబుదాబి వేదికగా మంగళవారం రష్యా
- ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చలు జరగనున్నాయి.
- ఈ చర్చల వేళ అమెరికా అధికారుల కీలక కామెంట్స్ చేశారు.



2లో

ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదు- యుద్ధం దాదాపు ముగిసినట్లే: ట్రంప్

- ఖతార్ ప్రధానితో ట్రంప్ కీలక చర్చలు జరిపారు.
- ఇరాన్‌కు అణ్వాయుధాలు ఉండకూడదని తెలిపారు.
- అలాగే ఆపరేషన్ ఐరన్ గేట్‌కు గల్ఫ్ దేశాల మద్దతు ఉందని వెల్లడించారు

కిమ్ వారసురాలు 'కిమ్ జు ఏ' - ఉత్తర కొరియా తదుపరి పగ్గాలు మహిళ చేతికేనా?



2లో

- పురుషాధిక్యత కలిగిన ఉత్తర కొరియాలో తొలిసారి ఒక మహిళకు పగ్గాలు అప్పగించేందుకు కిమ్ అడుగులు వేస్తున్నట్లు దక్షిణ కొరియా నిఘా వర్గాలు తెలిపాయి.



2లో

ఏపీ కేబినెట్ నిర్ణయాలు.. పలు ప్రాజెక్టులకు ఆమోదముద్ర

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ భేటీ
- కొత్త పారిశ్రామిక పాలసీలకు గ్రీన్ సిగ్నల్
- భారీ పరిశ్రమలకు ఏపీ కేబినెట్ ఆమోదముద్ర

ఏ హోదాకు వెళ్లినా మన గతాన్ని మర్చిపోవద్దు

గుర్తు చేశారు. గతంలో రాజకీయ పునరావాస కేంద్రంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉండేదని విమర్శించారు. అవగాహన లేనివారిని బోర్డులో నియమించి గత ప్రభుత్వం తప్పు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీరు తీసుకున్న నిర్ణయాలే ఈ ప్రభుత్వానికి గీటురాయిగా మారుతాయి. పది మంది డీఎస్పీలు అరాచకంగా వ్యవహరించినా రాష్ట్రంలో సరైన పరిపాలన లేదనే ఆరోపణలు వస్తాయి. శాంతిభద్రతలు క్షీణించి అవినీతి పెరిగిందనే ఆరోపణలు కూడా రావొచ్చు. పోలీసులు సరిగా విధులు నిర్వర్తిస్తే ప్రభుత్వ ప్రతిష్ఠ పెరుగుతుంది".

పోలీసుల గౌరవాన్ని సీనియర్లు పెంచారు

అధికారుల నుంచి ప్రభుత్వం కోట్లు ఆశించట్లేదని, ఎన్నికల్లో రిగ్గింగ్ చేయాలని ఆదేశాలు కూడా ఇవ్వడం లేదన్నారు. బాధ్యత గుర్తించి నిజాయితీగా విధులు నిర్వర్తించాలని మాత్రమే ప్రభుత్వం కోరుకుంటుందని తెలిపారు. సర్వం ఒడ్డి శాంతిభద్రతలు కాపాడి, పోలీసుల గౌరవాన్ని సీనియర్లు పెంచారన్న సీఎం, పోలీసు శాఖ విశ్వాసమైన విభాగంగా కొనసాగించాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు.

అవగాహన రాహిత్యంతో గతంలో తప్పులు

ప్రభుత్వ ఉద్యోగ నియామకాల ప్రక్రియలో గతంలో ఉద్దేశపూర్వకంగా, అవగాహన రాహిత్యంతో తప్పులు చేశారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకొని అనుభవం, చిత్తశుద్ధి గల వ్యక్తులను బోర్డులో నియమించినట్లు తెలిపారు. 563 గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే 562 మంది చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత పెద్దస్థాయిలో గ్రూప్-1 పోస్టులు ఎప్పుడు ఇవ్వలేదని, తమ ప్రభుత్వ పారదర్శక నిర్ణయాల వల్లే మీకు అవకాశాలు వచ్చాయని చెప్పారు. 2011 నుంచి 2025 వరకు గ్రూప్ -1 నియామకాల ప్రక్రియ జరిగిందని గతంలో నోటిఫికేషన్, ప్రవేశ పరీక్షల విషయంలో గందరగోళం జరిగినట్లు గుర్తుచేశారు.

సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడితే ఉద్యోగాలు

కొంతమంది పనిగట్టుకొని తెలంగాణలో గ్రూప్-1 నియామకాల పట్ల ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. నియామకాల విషయంలో అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ఆరోపణలు రాజకీయంగా తమకేం కొత్త కాదని, తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రూప్-1 నియామకాల వివాదంపై సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడితే ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. గడిచిన 30 ఏళ్లతో పోలిస్తే రాబోయే 30 ఏళ్ల పోలీసులకు ఎంతో కీలకమని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. సైబర్ మోసాలు, ఆహార కల్తీ లాంటి సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవాలని యువ డీఎస్పీలకు సూచించారు. యువ అధికారులకు ప్రభుత్వం, పోలీస్ శాఖ పూర్తి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఇసుకాసురుల ఇష్టారాజ్యం

ఇప్పుడు తాజాగా వేల్పూర్ మండలంలోని వెంకటాపూర్‌లోనూ ఇదే రకమైన దందా చేయడానికి కొంత మంది వ్యక్తులు సిద్ధమయ్యారు.

ఇటీవల అర్ధ

రాత్రుళ్ళు ఇసుక ట్రాక్టర్లతో పెద్దవాగులో మోహరించారు. కొంత మంది నాయకుల మద్దతుతో వాహనాలను తీసుకుని వాగులోకి దిగి ఇసుక తరలింపునకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నారు. అధికార పార్టీకి చెందిన కొంత మంది నేతల సహకారంతో వాగులో నుంచి ఇసుకను తవ్వుతుండడంతో భూగర్భ జలాలకు పెను ప్రమాదం పొంచి ఉన్నదని స్థానికులు వాపోతున్నారు. వీడీసీ అనుమతితో ఇసుకాసురులు ఇష్టానుసారంగా తవ్వకాలు చేపడుతున్నప్పటికీ అడ్డుకునే వారు కరువయ్యారు. పోలీసులు, రెవెన్యూ అధికారులకు స్థానికులు సమాచారం అందిస్తున్నప్పటికీ ఎలాంటి స్పందన లేకుండా పోయిందని వాపోతున్నారు. అడ్డు తగిలితే బెదిరింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

వే బిల్లులు లేకుండా దోపిడీ...

వేల్పూర్ మండలం వెంకటాపూర్‌లో వే బిల్లులు లేకుండానే ఇసుకను తరలిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. వే బిల్లుల ద్వారా ఇసుక తరలిస్తే ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. అక్రమంగా ఇసుకను తరలిస్తుండడంతో జీరో దందా వల్ల సర్కారుకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతున్నది. వాగులో ఇసుక తరలింపునకు కొన్ని పరిమితులు, నిబంధనలు ఉన్నాయి. వీటిని ఏ ఒక్కరూ పాటించడం లేదు. వే బిల్లులకు మంగళం పాడడంతో స్థానిక గ్రామ పంచాయతీకి రావాల్సిన ఆదాయం కూడా పడి పోతుంది.
కొంత మందికే ఈ ఆదాయం లాభం చేకూరుతోంది. అక్రమార్కులను నిలువరించి ఇసుక వ్యాపారాన్ని అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు. లేదంటే భూగర్భ జలాలు తగ్గిపోయి వచ్చే యాసంగి సీజన్‌లో పంటల సాగుకు తీవ్రంగా ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. రెవెన్యూ, పోలీసు అధికారులకు ఫోన్లు చేసినా పట్టించుకోవడం లేదని స్థానిక జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో వారందరికీ ప్రత్యేకంగా వాటాలు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోందని ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని వేల్పూర్ మండలంలోని ఆయా గ్రామాల



వాసులు కోరుతున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇసుక అక్రమ వ్యాపారం మచ్చుకూ జరగలేదని, ఇప్పుడైతే అడ్డూ అదుపు లేకుండా చేస్తున్నారంటూ ప్రజలు మండిపడుతున్నారు.

ఇసుక దోపిడీలో అంతర్యుద్ధం...

బాల్కొండ నియోజకవర్గంలో అధికార పార్టీ నేతల మధ్య ఇసుక దోపిడీలో అంతర్యుద్ధం జరుగుతున్నట్లు ప్రచారం నడుస్తోంది. మొన్నటి ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చవి చూసిన నాయకుడితోపాటు ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడిన మరో నాయకుడికి మధ్య తీవ్రమైన పోటీ నెలకొన్నట్లు హస్తం నేతలు చెబుతున్నారు. ఇసుక తరలింపులోనూ నియోజకవర్గంలో ఒకరిపై మరొకరు పెత్తనం సాగిస్తుండడంతో ప్రచ్ఛన్న యుద్ధం మొదలైందని కింది స్థాయిలో శ్రేణులు రుసరుసమంటున్నారు. ఇందులో జోక్యం చేసుకునేందుకు రెవెన్యూ, భూగర్భ గనుల శాఖ అధికార యంత్రాంగం ఎవరూ ధైర్యం చేయడం లేదు. అధికార పార్టీ నేతల మధ్యలోకి వెళ్లి నిబంధనలను అమలు చేయడం తమతో కాదన్నట్లుగా అధికారులు చేతులు ఎత్తేసినట్లు కనిపిస్తోంది. మొత్తానికి బాల్కొండ నియోజకవర్గంలో కీలక కాంగ్రెస్ నేతల మధ్య సాగుతున్న ఆధిపత్య పోరు అన్నది ఇసుక అక్రమ వ్యాపారం విషయంలో సాగుతుండడం వివాదాస్పదంగా మారింది.

షేక్ హసీనాకు మరణశిక్ష తప్పదు

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు మరణ శిక్ష అమలు తప్ప మరో చట్టపరమైన మార్గమే లేదని, ఎలాంటి ఉపశమనం ఉండబోదని ఆ దేశ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ చీఫ్ ప్రాసిక్యూటర్ ఎండీ అమీన్ ఉల్ ఇస్లాం అన్నారు. ఆమెకు కొత్త పాస్‌పోర్టు లేదా ప్రయాణ పత్రాలు (ట్రావెల్ డాక్యుమెంట్) జారీ చేసే అవకాశం లేదని మంగళవారం రోజు స్పష్టం చేశారు. పాస్‌పోర్ట్ కోసం హసీనా తరఫున వచ్చిన అభ్యర్థనపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దిల్లీలో బంగ్లాదేశ్ హైకమిషన్‌ను షేక్ హసీనా ఆశ్రయించిన మరుసటి రోజే బంగ్లాదేశ్ నుంచి ఈ ప్రకటన వెలువడింది. లండన్‌కు చెందిన మ్యాట్రిక్స్ ఛాంబర్స్ న్యాయ సంస్థ ద్వారా ఆమె తనకు కొత్త పాస్‌పోర్ట్, జాతీయ గుర్తింపు కార్డు కావాలని దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం.
రానున్న డిసెంబరులో బంగ్లాదేశ్‌కు వెళ్లి, అక్కడ తనపై ఉన్న చట్టపరమైన విచారణలను (లీగల్ ప్రొసీడింగ్స్) ఎదుర్కోవాలని భావిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. గతంలో మహ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం ఆమె పాస్‌పోర్ట్, నేషనల్ ఐడెంటిటీ కార్డును రద్దు చేసింది.
2024 ఆగస్టులో అక్కడి విద్యార్థుల నేతృత్వంలో పెద్ద ఎత్తున జరిగిన నిరసనలు, ప్రజల తిరుగుబాటు కారణంగా షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం కూలిపోయింది.
అప్పుడు ప్రధాని హోదాలోనే ఉన్న హసీనా ప్రాణభయంతో బంగ్లాదేశ్ నుంచి పారిపోయి భారత్‌కు వచ్చి ఇక్కడే ఆశ్రయం పొందుతున్నారు. ఆందోళనకారులపై జరిగిన హింసాత్మక అణచివేతకు సంబంధించిన నేరాలకుగానూ- ఆమె నేరుగా హాజరుకాకపోయినా అక్కడి కోర్టు ఆమెకు మరణ శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.
ఆమె గైర్హాజరీలోనే ఈ సంచలన తీర్పు ఇచ్చింది. అయితే తాను ఎలాంటి తప్పు చేయలేదని వాదిస్తూ ప్రస్తుత ప్రభుత్వం జరుపుతున్న విచారణల చట్టబద్ధతను ప్రశ్నిస్తున్నారు.

పాస్‌పోర్ట్ జారీకి చట్టపరమైన అడ్డంకులు

అయితే హసీనా దరఖాస్తుపై స్పందించిన అమీన్ ఉల్ ఇస్లాం- మరణ శిక్ష పడిన వ్యక్తికి పాస్‌పోర్ట్ జారీ చేయడానికి చట్టంలో అవకాశం లేదని చెప్పారు. బంగ్లాదేశ్ పాస్‌పోర్ట్ ఆర్డర్- 1973 ప్రకారం మరణ శిక్ష పడిన తీవ్రమైన నేరాలకు పాల్పడి కనీసం రెండేళ్ల జైలు శిక్షకు గురైన వ్యక్తులకు ట్రావెల్ డాక్యుమెంట్స్ జారీ చేయడంపైనా పరిమితులు ఉంటాయని స్పష్టం చేశారు. హసీనా నిజంగా బంగ్లాదేశ్‌కు రావాలని అనుకుంటే, విచారణ జరుగుతున్న సమయంలోనే వచ్చి కేసును ఎదుర్కోవాల్సిందని ప్రాసిక్యూటర్ అన్నారు. తీర్పు వెలువడిన తర్వాత 30 రోజుల్లోగా అప్పీల్ చేసుకునే అవకాశం ఉన్నా కూడా ఆమె అలా చేయలేదని చెప్పారు. భారత్ నుంచి షేక్ హసీనా తిరిగి రావాలనుకుంటే అప్పగింత ఒప్పందం ప్రకారం తనను బంగ్లాదేశ్ పంపించాలని భారత ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసుకోవాలని సూచించారు.
మరోవైపు హసీనా పాస్‌పోర్టు కోసం అధికారికంగా దరఖాస్తు చేశారన్న వార్తల్ని బంగ్లాదేశ్ ప్రధానమంత్రి సమాచార, ప్రసార వ్యవహారాల సలహాదారు జాహెద్ ఉర్ రెహ్మాన్ ఖండించారు. ఒక న్యాయ సంస్థ పాస్‌పోర్ట్ జారీకి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరుతూ లేఖ మాత్రమే పంపిందని చెప్పారు. హసీనా ఎలాంటి దరఖాస్తు చేయలేదని వివరించారు. హసీనా తరపున వచ్చిన అభ్యర్థన నిజమైనదేనా? దానిని సరైన విధానంలోనే సమర్పించారా? ఆమెకు ఆ పత్రాలు చట్టపరంగా పొందే హక్కు ఉందా? అనే అంశాలను పరిశీలిస్తున్నట్లు హోం మంత్రి సలాహుద్దీన్ అహ్మద్ సోమవారం తెలిపారు. విదేశాంగ, న్యాయ శాఖలు సంబంధిత చట్ట నిబంధనలను పరిశీలిస్తున్నాయని చెప్పారు.
2024లో జరిగిన అణచివేత చర్యల్లో 1400 మంది వరకు మరణించి ఉండొచ్చని ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఈ కేసులో హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం పలుమార్లు భారత్‌ను కోరింది. ఈ విజ్ఞప్తుల్ని స్వీకరించినట్లు ధ్రువీకరించిన భారత ప్రభుత్వం- చట్టపరమైన, దౌత్యపరమైన ప్రక్రియల ద్వారా ఈ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపింది. హసీనా పారిపోయిన తర్వాత మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం నడవగా, ఫిబ్రవరిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (దీఛీూ) విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండకూడదు- యుద్ధం దాదాపు ముగిసినట్లే: ట్రంప్

ఇరాన్‌కు అణ్వాయుధాలు సమకూరకుండా అడ్డుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని తేల్చిచెప్పారు. అయితే సైనికపరంగా చూస్తే ఇరాన్‌తో యుద్ధం దాదాపు ముగిసినట్లేనని అన్నారు.
ఖతార్ ప్రధాని ప్రధానమంత్రి షేక్ మహమ్మద్ బిన్ అబ్దుల్‌రహ్మాన్ బిన్ జాసిమ్ అల్ థానీతో జరిగిన చర్చల వివరాలను ట్రంప్ తన ట్రూత్ సోషల్ వేదికగా పంచుకున్నారు. ప్రస్తుతం ఇరాన్ అణు సామర్థ్యాలను శాశ్వతంగా అడ్డుకునే ఒప్పందం దిశగా సానుకూల వాతావరణం ఉందన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే దాడులకు తమ సేనలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని వెల్లడించారు.

'85 శాతం ఉత్పత్తి సామర్థ్యం దెబ్బతింది'

ఇరాన్‌పై ఇటీవల జరిపిన దాడుల కారణంగా ఆ దేశ పారిశ్రామిక ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా తగ్గిపోయిందని ట్రంప్ పేర్కొన్నారు. దాదాపు 85 శాతం సామర్థ్యం దెబ్బతిన్నట్లు చెప్పారు. దీంతో ఇరాన్ చర్చల విషయంలో గతంతో పోలిస్తే మరింత సానుకూలంగా వ్యవహరిస్తోందని అన్నారు. అమెరికాతో ఇరాన్ ప్రతినిధులు చర్చలు జరుపుతున్నారని, తమతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతున్నారని తెలిపారు. చర్చల ద్వారా వివాదానికి ముగింపు పలికే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే అవసరమైతే మరోసారి సైనిక చర్యలకు దిగేందుకు వెనుకాడబోమని పునరుద్ఘాటించారు. అమెరికా, ఇరాన్ మధ్య దౌత్య సంబంధాల పునరుద్ధరణలో ఖతార్ కీలక పాత్ర పోషిస్తోంది. ఇరు దేశాల మధ్య ప్రతిపాదనలు చేరవేస్తూ, అణు కార్యక్రమం సహా వివాదాస్పద అంశాలపై మధ్యవర్తిత్వం చేస్తోంది.

పీట్ హెగ్‌సెత్‌పై అభిశంసన

ఇదిలా ఉండగా, అమెరికాలో మధ్యంతర ఎన్నికల అనంతరం తొలిసారి కాంగ్రెస్ సమావేశమైన రోజే నాటకీయ పరిణామాలు జరిగాయి. మధ్యంతర ఎన్నికల్లో అధికార రిపబ్లికన్ పార్టీకి ఎదురైన ఘోర పరాభవానికి రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ బాధ్యుడిని చేస్తూ స్వపక్షానికే చెందిన చట్టసభ సభ్యుడు ఆయనపై అభిశంసన తీర్మానాన్ని ప్రతిపాదించారు.
ఇరాన్‌లో యుద్ధం, యెమెన్, వెనిజులాలో చేపట్టిన సైనిక చర్యలద్వారా హెగ్‌సెత్ తీవ్రమైన నేరాలకు పాల్పడ్డారని కెంటుకీ రాష్ట్రానికి చెందిన రిపబ్లికన్ ప్రతినిధి థామస్ మాస్సీ ఆరోపించారు. అయితే యుద్ధాలు జరుగుతున్నప్పుడు రక్షణ మంత్రిని అభిశంసించడం సరికాదని హౌస్ స్పీకర్ మైక్ జాన్సన్ వారించారు. . ఈ వారం మధ్యలో ప్రతినిధుల సభలో దీనిపై ఓటింగ్ జరిగే అవకాశం ఉంది. మరోవైపు ఈ అభిశంసన తీర్మానం కేవలం 'రాజకీయ గోల' అంటూ పీట్‌హెగ్‌సెత్ కొట్టిపారేశారు. పశ్చిమాసియా, ఇజ్రాయెల్‌ను రక్షించి రెండు యుద్ధాల్లో గెలవడమే హెగ్‌సెత్ చేసిన నేరమా అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశ్నించారు.

161 నియామకాలకు ఆమోదం కోరిన ట్రంప్

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఎదురైన రాజకీయ ఎదురుదెబ్బల నేపథ్యంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక చర్యలకు దిగారు. సెనేట్‌లో పెండింగ్‌లో ఉన్న 161 నియామకాలను త్వరగా ఆమోదించాలని కోరారు.
వీటిలో 25 మంది ఫెడరల్ న్యాయమూర్తుల నియామకాలు కూడా ఉన్నాయని వెల్లడించారు. ప్రభుత్వ విభాగాలు, న్యాయవ్యవస్థ పూర్తిస్థాయిలో పనిచేయాలంటే ఈ నియామకాలు వేగంగా పూర్తి కావాలని విజ్ఞప్తి చేశారు. అమెరికా రాజ్యాంగంలోని రెండో అధికరణం ప్రకారం, మంత్రివర్గ సభ్యులు, రాయబారులు, ఫెడరల్ న్యాయమూర్తుల నియామకాలకు అధ్యక్షుడు నామినేట్ చేసిన అభ్యర్థులకు సెనేట్ ఆమోదం తప్పనిసరి.

ఏపీ కేబినెట్ నిర్ణయాలు.. పలు ప్రాజెక్టులకు ఆమోదముద్ర

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వెలగపూడిలోని సచివాలయంలో ఈరోజు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కేబినెట్ పలు ప్రధాన ప్రాజెక్టులకు ఆమోద ముద్ర వేసింది.
ఈ సమావేశంలో ఏపీజీసీ-ఎక్స్‌ఆర్ పాలసీ 2026-31, ఏపీ రోబోటిక్స్ - ఫిజికల్ ఏఐ విధానాలతో పాటు సెమీ కండక్టర్ పాలసీ సవరణలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖ జిల్లా భీమునిపట్నంలో రూ.31,387 కోట్లతో ఏఎం ఇంటెలిజెన్స్ ఆధ్వర్యంలో 512 మెగావాట్ల గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.
నాయుడుపేటలో రూ.4,000.20 కోట్లతో కార్బన్ కాస్మో బ్యాటరీ మెటీరియల్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. అలాగే భోగాపురంలో రిలయన్స్ గిగా స్కేల్ ఏఐ డేటా సెంటర్‌కు 25 ఎకరాలు, తిరుపతిలో డిక్సన్ టెక్నాలజీస్‌కు స్థలం కేటాయింపునకు ఆమోదం లభించింది.
అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రూ.570.20 కోట్లతో ఈపాక్ యూనిట్‌కు ఆమోదముద్ర వేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా 2,565 మందికి ఉపాధి లభించనుంది. పశ్చిమ గోదావరిలో రూ.236.92 కోట్లతో రవళి స్పిన్నర్స్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా 1,569 మందికి ఉపాధి లభించనుంది. నక్కపల్లి బల్క్ డ్రగ్ పార్కులో హెటిరో సంస్థలకు 173.82 ఎకరాలు కేటాయించారు.
మరోవైపు, రాష్ట్రంలో రోడ్డు భద్రత కోసం డీజీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు, తిరుమల శ్రీవారి ఆలయంలో 'ప్రధాన సన్నిధి యాదవ', 'సన్నిధి యాదవ' పోస్టుల సృష్టికి కేబినెట్ నిర్ణయించింది. థర్మల్ విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా ఎస్ఎంఆర్ టెక్నాలజీతో అణు విద్యుత్ ప్లాంట్ల సాధ్యాసాధ్యాల పరిశీలనకు, రాజధాని పరిధిలోని శాఖమూరులో కేంద్రీయ విద్యాలయానికి భూ కేటాయింపునకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

రాజీవ్ గాంధీ దారుణ హత్య ఫోటోను ఇప్పటి వరకు చూడలేదు

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు, అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తన ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్'లో ఎన్నో ముఖ్యమైన సంఘటనలకు సంబంధించి వివరాలను పంచుకున్నారు. భారత మాజీ ప్రధాని, తన భర్త రాజీవ్ గాంధీ హత్యకు గురై 3 దశాబ్దాలు దాటినా ఇప్పటివరకు ఆ మృతదేహం ఫొటోను చూడలేదని సోనియా గాంధీ తెలిపారు. తన పిల్లలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా ఆ ఫొటో తన కంట పడకుండా చాలా జాగ్రత్తపడ్డారని పుస్తకంలో వెల్లడించారు. ఇప్పటికీ అవే జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. ఇరువురూ తనను కాపాడాల్సిన బాధ్యతను తీసుకున్నారని ఆ పుస్తకంలో వెల్లడించారు.
1991 మే 21న తమిళనాడు శ్రీ పెరంబుదూరులో ఎన్నికల ప్రచార సభకు హాజరైన రాజీవ్ గాంధీ దారుణ హత్యకు గురయ్యారు. ఎల్‌టీటీఈకి చెందిన ఒక మహిళా ఆత్మాహుతి దళ సభ్యురాలు పూలమాల వేసే నెపంతో ఆయన దగ్గరికి వెళ్లింది. తన శరీరానికి పేలుడు పదార్థాలు అమర్చుకొని మానవబాంబులా దాడి చేసింది. ఈ దుర్ఘటనలో రాజీవ్ సహా మరో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. దేశ రాజకీయ చరిత్రలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ పేలుడు తర్వాత రాజీవ్ మృతదేహానికి సంబంధించిన ఫొటో అప్పటి పత్రికల్లో ప్రచురితమైంది. తర్వాత కూడా పలుమార్లు మళ్లీ మళ్లీ పత్రికలు ముద్రిస్తూనే ఉన్నాయి. అయితే ఇన్నాళ్లుగా ఆ ఫొటో తన కంట పడకుండా, తన పిల్లలు జాగ్రత్తగా చూసుకున్నారని పుస్తకంలో సోనియా గాంధీ పేర్కొన్నారు.
'నాకు ఏ దినపత్రికను లేదా మేగజైన్‌ను నేరుగా ఇవ్వకూడదని రాహుల్, ప్రియాంక- సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రతి ఒక్కదానిని వారు మొదట నిశితంగా పరిశీలించిన తర్వాతే నా ముందుకు వచ్చేలా చూసుకున్నారు. ఆ సమయంలో నేను ఒక చిన్న పిల్లనైతే- రాహుల్, ప్రియాంకలు తల్లిదండ్రులై నన్ను కాపాడుకున్నారు. ముప్పై ఏళ్లు దాటినా నేను ఇప్పటికీ ఆ ఫొటోను చూడలేదు.'

'రాహుల్ నవ్వు చూసి ఆమె అలసట మాయమయ్యేది'

ఇదే పుస్తకంలో రాహుల్ గాంధీ బాల్యానికి సంబంధించిన విశేషాలను కూడా సోనియా గాంధీ పంచుకున్నారు. పుట్టినప్పుడు చాలా సన్నగా ఉండి, తర్వాత బుగ్గలు, డబుల్ చిన్‌తో బొద్దుగా మారిన రాహుల్ అంటే కుటుంబంలో అందరికీ ఎంతో ఇష్టం ఉండేదని పేర్కొన్నారు. కుటుంబం మొత్తానికి, ముఖ్యంగా తన నానమ్మ ఇందిరా గాంధీకి అమితమైన ఆనందాన్ని ఇచ్చేవాడని చెప్పారు. రోజంతా రాజకీయాలు, దేశ వ్యవహారాలతో అలసిపోయి ఇంటికి వచ్చే ఇందిరా గాంధీ- రాహుల్‌ను చూడగానే ఒక్కసారిగా చిరునవ్వులు చిందించేవారని తెలిపారు. ఇందిరా గాంధీ ఇంటికి రాగానే రాహుల్‌ను ఎత్తుకొని ఆటలాడేవారని పాత జ్ఞాపకాల్ని గుర్తుచేసుకున్నారు. రాహుల్ ఆమెను గట్టిగా పట్టుకునేవాడని, జుట్టూ లాగేవాడని, దానికి ఆమె సంతోషించే వారని బిలాంగింగ్ పుస్తకంలో చెప్పుకొచ్చారు. రాహుల్‌కు కొంచెం ఆరోగ్యం బాగోలేకపోయినా ఇందిరా గాంధీ ఎంతో ఆందోళన చెందేవారని, ఎక్కడున్నా వాకబు చేసేవారని ప్రస్తావించారు.

రాహుల్ కంటే ముందు బాబు పుట్టాడు- కానీ ఒక్కరోజులోనే!

బిలాంగింగ్ పుస్తకంలో సోనియా గాంధీ తన వ్యక్తిగత జీవితంలోనే అత్యంత విషాదకర రహస్యాన్ని ప్రపంచానికి వెల్లడించారు. రాహుల్ గాంధీ కంటే ముందే మరో బాలుడు జన్మించి, ఒక్క రోజులోనే కన్నుమూసిన విషయం గురించి వివరిస్తూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఆ పుస్తకంలో కథనం ప్రకారం- 1968 సెప్టెంబరులో సోనియా గాంధీ గర్భం దాల్చిన వార్త కుటుంబంలో ఎనలేని సంతోషాన్ని నింపింది. సాధారణంగా చాలా గంభీరంగా ఉండే ఇందిరా గాంధీ కూడా ఆ వార్త వినగానే భావోద్వేగానికి లోనై సోనియాను ఆప్యాయంగా హత్తుకున్నారు. అయితే గడువు తేదీ కంటే 2 నెలల ముందుగానే సాధారణ ప్రసవం ద్వారా 1969 జనవరి 18న పుట్టిన మగబిడ్డ మరుసటి రోజే మరణించాడు. ఆ పసికందు భౌతిక కాయాన్ని రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ కలిసి మెహ్రౌలీలోని ఫిరోజ్ గాంధీ ఫామ్‌హౌస్‌లో ఖననం చేశారని ఆ జ్ఞాపకాల్ని వెల్లడించారు.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపే అబుదాబి భేటీ లక్ష్యం: అమెరికా

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు సమయం ఆసన్నమైందని అమెరికా పేర్కొంది. యుఏఈ రాజధాని అబుదాబి వేదికగా మంగళవారం రష్యా, ఉక్రెయిన్, అమెరికా దేశాల ప్రతినిధులు అత్యున్నత స్థాయి త్రైపాక్షిక దౌత్య చర్చలు జరపనున్నారు. నాలుగేళ్లకు పైగా కొనసాగుతున్న ఈ భీకర పోరాటంలో కాల్పుల విరమణను సాధించి, ఒక కొలిక్కి తీసుకురావడమే ఈ సమావేశాల ప్రాథమిక లక్ష్యమని అమెరికా చెబుతోంది. అయితే దశాబ్దాల నాటి రష్యా అభద్రతాభావాలు, ప్రాంతీయ వివాదాలు, ఇరుపక్షాల మధ్య పెరిగిన పరస్పర దూరం దృష్ట్యా శాంతి ఒప్పందం రాత్రికి రాత్రే సాధ్యం కాకపోవచ్చని, ఓపికగా చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుందని యూఎస్ ఉన్నతాధికారులు అంటున్నారు.

రెండు దశల్లో చర్చలు..

అమెరికా ప్రతినిధుల వెల్లడించిన వివరాలు ప్రకారం, అబుదాబిలో చర్చలు రెండు దశల్లో జరుగుతాయి. మొదటి దశలో అత్యంత సవాలుతో కూడుకున్న కాల్పుల విరమణ అమలు తీరుతెన్నులపై దృష్టి సారిస్తారు. తాత్కాలికంగా యుద్ధం ఆపిన సమయంలో ఏ వైపు తిరిగి సైనిక బలగాలను మోహరించుకోవడానికి కాని, ఆయుధాలు సమకూర్చుకోకుండా ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం. ఇరు దేశాల మధ్య పరస్పరం ఉన్న అనుమానాలే రెండు దేశాల్లో శాంతికి ప్రధాన అవరోధమని అమెరికా అధికారులు అభిప్రాయపడ్డారు. రెండో దశ చర్చల్లో ప్రధాన అంశం భూభాగం. రష్యా ప్రస్తుతం ఉక్రెయిన్ భూభాగంలో ఉన్న డోనెట్స్క్ ప్రాంతం మొత్తాన్ని తమకే ఇవ్వాలని పట్టుబడుతుండగా, ప్రస్తుత సరిహద్దుల ఆధారంగానే ముందుకు వెళ్లాలని ఉక్రెయిన్ ప్రతిపాదిస్తోంది. అయితే, ఉక్రెయిన్ భవిష్యత్ భద్రతా వ్యవహారం కొలిక్కి వచ్చేవరకు సరిహద్దుల అంశం తేలదని యూఎస్ భావిస్తోంది.ఇదే సమయంలో బ్రిటన్, జర్మనీ, ఫ్రాన్స్, ఇటలీతో పాటు నాటో, ఈయూ ప్రతినిధులతో ఉక్రెయిన్ ప్రత్యేకంగా సమావేశమవుతుంది. రష్యాకు ఐరోపా దేశాల పట్ల విశ

సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





సమస్త ప్రక్షాళనం ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి ఎస్ రాజు 10 నవంబర్ 2026తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 19న సిద్దిపేట జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను మంగళవారం రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి క్షేత్రస్థాయిలో పరిశీలించారు సభా ప్రాంగణం వేదిక, ప్రజల రాకపోకలు, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై అధికారులకు, నాయకులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేలా అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, స్థానిక నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జులు ప్రతాప్ రెడ్డి, హరికృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మాజీ సర్పంచులు, కార్పొరేటర్లు, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పొగమంచులో ప్రయాణం ప్రమాదకరం

-ప్రయాణంలో తొందరపాటు వద్దు..

మీ భద్రతే కుటుంబానికి భరోసా

-రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ..

-అత్యవసరమైతే తప్ప పొగమంచు సమయంలో

ప్రయాణాలు చేయవద్దు..

-జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి :చలికాలంలో పొగమంచు కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, జిల్లా ప్రజలు వీలైనంత వరకు పొగమంచు సమయంలో ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదని జిల్లా ఎస్పీ పరితోష్ మంగళవారం ఒక ప్రకటణలో సూచించారు. పరిమిత వేగంతో ప్రయాణించడం ద్వారా ప్రమాదాలను నివారించుకోవచ్చని అన్నారు. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో రహదారులపై దట్టమైన పొగమంచు కమ్ముకుంటుందని, ఎదురుగా వచ్చే వాహనాలు సైతం స్పష్టంగా కనిపించని పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. ముఖ్యంగా తెల్లవారుజామున నుంచి ఉదయం 8 గంటల వరకు పొగమంచు తీవ్రత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనాల లైట్లు వేసినప్పటికీ కొంత దూరంలో ఉన్న వాహనాలు స్పష్టంగా కనిపించవని, ఈ పరిస్థితుల్లో అధిక వేగంతో ప్రయాణించడం ప్రమాదాలకు దారితీయవచ్చు అన్నారు. పొగమంచులో అకస్మాత్తుగా బ్రేకులు వేయడం వల్ల వాహనాలు అదుపుతప్పి బోల్తా పడటం, ముందు వెళ్తున్న లేదా ఎదురుగా వచ్చే వాహనాలను ఢీకొట్టడం వంటి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహనదారులు వేగాన్ని తగ్గించి, ముందు వెళ్తున్న వాహనానికి తగినంత దూరం పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని సూచించారు. చలికాలంలో వాహనాలు నడిపేటప్పుడు వాహనాల హెడ్‌లైట్లు, ఇండికేటర్లు వినియోగించాలని, పొగమంచు సమయంలో బీమ్ లైట్లు ఉపయోగించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు మరియు ఇతర నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించేవారు సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు.

ప్రభుత్వ ఫంక్షన్ హాల్ కూల్చివేతపై స్థానికుల ఆగ్రహం

పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న

ప్రజోపయోగ భవనం కనుమరుగు

అదే స్థలంలో అన్ని సౌకర్యాలతో నూతన ఫంక్షన్ హాల్

నిర్మించాలని డిమాండ్



సమస్త ప్రక్షాళనం రామచంద్రపురం/ నవంబర్ 10: ప్రభుత్వ నిధులతో నిర్మించి, ఎన్నో ఏళ్లుగా పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్న ఫంక్షన్ హాల్‌ను కూల్చివేయడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా అవసరాల కోసం అందుబాటులో ఉన్న భవనాన్ని ప్రైవేట్ వ్యక్తులు కూల్చివేయడం వెనుక ఉన్న కారణాలపై సమగ్ర విచారణ జరిపించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస నగర్ కాలనీ, కాశిరెడ్డిపల్లి ఫంక్షన్ హాల్ వివాదం చోటుచేసుకున్న ఈ ఘటన ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 35 ఏళ్ల క్రితం రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలో పేద, మధ్యతరగతి కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిధులతో ఫంక్షన్ హాళ్లను నిర్మించారు. అప్పట్లో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు వివాహాలు, నిశ్చితార్థాలు, ఇతర శుభకార్యాలను తక్కువ ఖర్చుతో నిర్వహించుకునేందుకు ఈ భవనాలు ఎంతో దోహదపడ్డాయి. అంతేకాకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, ప్రజా సమావేశాలకు కూడా ఈ భవనాలను వినియోగించుకునేవారు.

అయితే ప్రజలకు ఉపయోగపడాల్సిన ఇలాంటి ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉండగా, అందుకు భిన్నంగా ఫంక్షన్ హాల్‌ను కూల్చివేయడం పలు అనుమానాలకు తావిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన భవనాన్ని కూల్చివేసే ముందు సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకున్నారా? భవనం ఉన్న స్థలం ఎవరి ఆధీనంలో ఉంది? కూల్చివేతకు అధికారులు అనుమతి ఇచ్చారా? ఒకవేళ అనుమతులు లేకుండా కూల్చివేసి ఉంటే బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే ప్రశ్నలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి.ఒకప్పుడు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఈ ఫంక్షన్ హాల్ ప్రస్తుతం లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ ఫంక్షన్ హాళ్లలో శుభకార్యాలు నిర్వహించుకోవాలంటే అధిక మొత్తంలో అద్దెలు చెల్లించాల్సి వస్తోందని, దీంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలపై అదనపు భారం పడుతోందని వారు పేర్కొంటున్నారు. ప్రజాధనంతో నిర్మించిన భవనం ప్రజల అవసరాలకే ఉపయోగపడాలని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజా ఆస్తులను దూరం చేయడం సరికాదని అభిప్రాయపడుతున్నారు.

ఈ ఘటనపై స్పందించిన స్థానిక జీహెచ్ఎంసీ అధికారులు సంబంధిత స్థలాన్ని పరిశీలించినట్లు స్థానికులు తెలిపారు. అలాగే స్థానిక బి ఆర్ఎస్ నాయకులు గోవింద్ యాదవ్ ఈ సమస్యను అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ స్థలం, భవనం కూల్చివేతకు సంబంధించిన రికార్డులను పరిశీలించి వాస్తవాలను



వెలుగులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

అదే స్థలంలో నూతన భవనం నిర్మించాలి

కూల్చివేసిన ఫంక్షన్ హాల్ స్థానంలో ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా వదిలేయడం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం కలుగుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. గతంలో మాదిరిగానే ప్రజలకు ఉపయోగపడేలా అదే స్థలంలో ఆధునిక సౌకర్యాలతో నూతన ఫంక్షన్ హాల్‌ను నిర్మించాలని అధికారులను కోరుతున్నారు. తక్కువ అద్దెతో పేద, మధ్యతరగతి కుటుంబాలు శుభకార్యాలు నిర్వహించుకునే విధంగా అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అలాగే ఈ స్థలానికి సంబంధించిన ప్రభుత్వ రికార్డులు, నిర్మాణ అనుమతులు, కూల్చివేతకు సంబంధించిన వివరాలను బహిర్గతం చేయాలని, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు ఈ వ్యవహారాన్ని నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించి సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులు ఎవరైనా ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రజా ఆస్తుల పరిరక్షణకు ఉద్యమిస్తాం

ప్రజల అవసరాల కోసం నిర్మించిన ప్రభుత్వ భవనాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ సమస్యను అధికారులు త్వరితగతిన పరిష్కరించి, అదే స్థలంలో నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. తమ విజ్ఞప్తిని పట్టించుకోకుండా సమస్యను పెండింగ్‌లో ఉంచితే కాలనీవాసులు, స్థానిక ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా అధికారులు నిర్ణయం తీసుకొని పేద ప్రజలకు తిరిగి ఫంక్షన్ హాల్ అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

భూ వివాదాలను చట్టపరంగా పరిష్కరించుకోవాలి

--చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే

కఠిన చర్యలు తప్పవు

-రాయికోడ్ ఎస్‌హెచ్‌ఓ చైతన్య కిరణ్



సమస్త ప్రక్షాళనం రాయికోడ్:మండల పరిధిలోని ప్రజలకు రాయికోడ్ పోలీస్ స్టేషన్ తరపున ఎస్‌హెచ్‌ఓ చైతన్య కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు.భూములకు సంబంధించిన తగాదాలు,సరిహద్దువివాదాలు, పట్టా సమస్యలు,వారసత్వ భూ వివాదాలు,భూ ఆక్రమణలకు సంబంధించిన సమస్యలను ఎవరూ స్వయంగా పరిష్కరించుకోవడానికి ప్రయత్నించకూడదని,సంబంధిత రెవెన్యూ అధికారులను,గౌరవ న్యాయస్థానాలను ఆశ్రయించి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని తెలిపారు.భూ వివాదాల పేరుతో ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడటం,బెదిరించడం,అక్రమంగా భూమిలోకి ప్రవేశించడం,పంటలు లేదా ఆస్తులను ధ్వంసం చేయడం,శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.భూ వివాదాల కారణంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉన్న సందర్భాల్లో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్)2023 సెక్షన్126 ప్రకారం శాంతి భద్రతల పరిరక్షణకు బైండోవర్ చర్యలు తీసుకుని అవకాశం ఉందని అన్నారు.భూమి లేదా నీటి వివాదం వల్ల శాంతి భద్రతలకు భంగం కలిగే పరిస్థితులల్లో బిఎన్ఎస్ఎస్ సెక్షన్164 ప్రకారం సంబందీత ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ చర్యలు తీసుకోవచ్చని, ఈ క్రమంలో నేర స్వభావాన్ని బట్టి భారతీయ న్యాయ సంహిత(బిఎన్ఎస్) 2023 లోని సెక్షన్115 గాయపరచడం,324ఆస్తి ధ్వంసం,329 క్రిమినల్ ట్రెస్ పాస్,351క్రిమినల్ బెదిరింపులు తదితర చట్టపరమైన నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు సంయమనం పాటిస్తూ గ్రామాల్లో శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని,భూ వివాదాల విషయంలో గొడవలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని,చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

తండ్రి--కొడుకుల మధ్య ఆస్తి వివాదం

కోట్ల ఆస్తి ఉన్నా.. కుటుంబంలో

కలహాలు తప్పడం లేదు!

రంగంపేటలో వ్యాపారవేత్త కుటుంబంలో ఆస్తుల

గొడవ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితుడు

ముప్పిడి భాస్కర్



సమస్త ప్రక్షాళనం కొల్చారం: వ్యాపార కేంద్రమైన రంగంపేటలో ప్రముఖ వ్యాపారవేత్త కుటుంబంలో ఆస్తుల వివాదం తెరపైకి వచ్చింది. శ్రీ తిరుమల రైస్ మిల్ యజమాని ముప్పిడి భాస్కర్ తన కుటుంబ సభ్యుల నుంచి అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. గత రెండేళ్లుగా తాను కుటుంబానికి దూరంగా ఉంటున్నానని, తనకు చెందిన ఆస్తిని విక్రయించకుండా అడ్డుకోవడమే కాకుండా ఒక గదిలో నిర్భంధించి ఇబ్బందులకు గురిచేశారని పేర్కొన్నారు.

ఈ విషయమై గత జూన్ 26న జిల్లా ఎస్పీకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు బాధితుడు భాస్కర్ మంగళవారం కొల్చారంలో విలేకరులకు తెలిపారు. గ్రామ పెద్దల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన జీవనాధారం కోసం ఉంచుకున్న ఆస్తిని సైతం చేజిక్కించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు.

మొదటి భార్య మరణించిన అనంతరం రెండో వివాహం చేసుకున్నానని, మొదటి భార్యకు ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు, రెండో భార్యకు ఒక కుమార్తె ఉన్నారని తెలిపారు. వారందరికీ వివాహాలు పూర్తయ్యాయని వివరించారు.

తండ్రిపై చేయి చేసుకోలేము.. కృష్ణ ముప్పిడి

తండ్రి భాస్కర్‌పై తాము ఎప్పుడూ చేయి చేసుకోలేదని ఆయన కుమారుడు కృష్ణ ముప్పిడి తెలిపారు. తమపై కావాలనే పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపించారు. అయినప్పటికీ తండ్రి జీవన ఖర్చుల నిమిత్తం ప్రతి నెలా రూ.30 వేల చొప్పున ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇంత చేస్తున్నప్పటికీ తమ కుటుంబ గౌరవాన్ని బజారుకీడుస్తున్నారని కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

కుటుంబ బంధాలు కాపాడుకోవాలి

ఆస్తుల విషయంలో తలెత్తే అభిప్రాయ భేదాలు కుటుంబ సభ్యుల మధ్య దూరాన్ని పెంచుతాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి సమస్యలను పరస్పర చర్చలు, సంయమనం, పెద్దల సమక్షంలో సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు. ఆస్తుల కంటే కుటుంబ బంధాలు, పరస్పర గౌరవం ముఖ్యమని పేర్కొంటున్నారు.

అమ్మవారిని దర్శించుకుంటే సకల శుభాలు

సమస్త ప్రక్షాళనం కొల్చారం: ఆదిశక్తి పరాశక్తి శ్రీ రేణుక ఎల్లమ్మను దర్శించుకుంటే భక్తులందరికీ సకల శుభాలు కలుగుతాయని పాల్వంచ మంగమ్మ సత్యనారాయణ గౌడ్, మనీషాదుర్గ ప్రసాద్ గౌడ్ దంపతులు అన్నారు.కొల్చారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక మాత మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కొల్చారం గ్రామానికి చెందిన పాల్వంచ మంగమ్మ సత్యనారాయణ గౌడ్, మనీషాదుర్గ ప్రసాద్ గౌడ్ దంపతులు అమ్మవారికి అభిషేకం, అలంకరణ, అర్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు పులుగుర్త నాగరాజు శర్మ వేద మంత్రోచ్ఛారణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దంపతులు అమ్మవారిని వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, రామా గౌడ్, కృష్ణ గౌడ్ (కిట్టు), మౌనిక, సురేఖ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

నీటి పాడుపుపై వీధుల్లోకి వచ్చిన విద్యార్థులు

“ప్రతి నీటి బొట్టూ విలువైనదే.. జల సంరక్షణే జన సంరక్షణపై విద్యార్థుల ర్యాలీ”



సమస్త ప్రక్షాళనం)రామచంద్రపురం: నీటి సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భారతీ నగర్ డివిజన్ పరిధిలోని విద్యుత్ నగర్ కాలనీలో నిర్వహించిన సామాజిక కార్యకర్తల ఆధ్వర్యంలో విద్యుత్ కిడ్స్, ఎస్‌పీఎస్, వివిధ పాఠశాలల విద్యార్థులు వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ‘నీటిని వృథా చేయవద్దు.. ప్రతి నీటి బొట్టును పొదుపు చేయండి’, ‘నీటిని కాపాడండి.. భవిష్యత్తును రక్షించండి’ అంటూ నినాదాలు చేస్తూ విద్యుత్ నగర్ కాలనీలోని స్థానికులకు నీటి ఆవశ్యకతను వివరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నీరు మానవ మనుగడకు అత్యంత విలువైన సహజ వనరని, ఎలినినో ప్రభావంతో రోజురోజుకూ పెరుగుతున్న నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ నీటి పొదుపును తమ బాధ్యతగా భావించాలని సూచించారు. ఇంటి వద్ద నుంచి ప్రారంభించి ప్రతి చోట నీటిని పొదుపుగా వినియోగించాలని, వృథాను అరికట్టేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చిన్నతనం నుంచే విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై అవగాహన పెంపొందించడం అభినందనీయమని వీరికి కాలనీవాసులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల ఎంఈఓ టీ. భాస్కర్, సామాజిక కార్యకర్తలు వినయ్ కుమార్, అరుణ గోగులమండ, త్రివేణ్ కుమార్, ప్రవీణ్ కుమార్, శశిధర్, అగస్టిన్, పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఇళ్ల ముందుకు ప్రభుత్వ పథకాలు

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.కేదార్ నాథ్ పాటిల్



సమస్త ప్రక్షాళనం రాయికోడ్:రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల ఇళ్ల ముందుకు వెళ్లి లబ్ధిదారులకు అందిస్తున్నామనీ రాయికోడ్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పట్లోల కేదార్ నాథ్ పాటిల్ అన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో ప్రతి పేదవాడు కన్న కలలు సాకారం కావాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ స్మార్ట్ రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని,కార్యక్రమంలో భాగంగా బుధవారం సింగీతం,హస్నాబాద్,రాయిపల్లి,నాగన్ పల్లి,ఇందూర్, మామిడిపల్లి ,మోరట్గా,పిప్పడ్ పల్లి గ్రామాల్లో స్మార్ట్ రేషన్ కార్డ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. చర్ల రాయిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం జరపడం జరుగుతుందని,ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల రేషన్ కార్డు లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తమ కుమారుడి పెండ్లి పత్రికలు ఆలయాల్లో పెట్టి పూజలు నిర్వహించిన జగ్గారెడ్డి దంపతులు









రుద్రారంలోని గణేష్ గడ్డ వినాయక ఆలయంలో తొలి పత్రిక పెట్టి పూజలు నిర్వహించిన నిర్మల జగ్గారెడ్డి ఆలయాల్లో పూజలు చేసి బ్రాహ్మణుల ఆశీర్వచనాలు తీసుకున్న తూర్పు భరత్ సాయి రెడ్డి

సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఎస్ రాజు 10 నవంబర్ 2026

16 ఆలయాల్లో పత్రికలు పెట్టి పూజలు చేసిన జగ్గారెడ్డి కుటుంబసభ్యులు తమ కుమారుడు తూర్పు భరత్ సాయి రెడ్డి వివాహం ఈ నెల 25న జరగనున్న నేపథ్యంలో జగ్గారెడ్డి, నిర్మల దంపతులు తమ కుమారుడిని

వెంట బెట్టుకొని ఆలయాలకు వెళ్లారు. పెళ్లి పత్రిక దేవుళ్ళు, అమ్మవార్ల సన్నిధిలో పెట్టి పూజలు నిర్వహించారు.తొలి పత్రికను రుద్రారంలోని గణేష్ గడ్డ ఆలయంలో పెట్టి పూజలు నిర్వహించారు. ఆ తర్వాత సంగారెడ్డిలోని అస్తబల్ రేణుక ఎల్లమ్మ ఆలయం, నల్ల పోచమ్మ ఆలయం, సంగమేశ్వర ఆలయం, భవానీ మందిరం, మాణిక్ ప్రభు మందిర్, లక్ష్మి నరసింహ స్వామి ఆలయం, దుర్గమ్మ గుడి, ముత్యాలమ్మ గుడి, వడ్డె వీర హనుమాన్ మందిర్, శ్రీ వైకుంఠ పురం ఆలయం, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, నవరత్నాలయం, ఎర్ర పోచమ్మ గుడి, రామ్ నగర్, రామ్ మందిర్ ఇలా మొత్తం 16ఆలయాల్లో పత్రికలు పెట్టి పూజలు నిర్వహించారుతాతా నానమ్మ ఫోటో వద్ద పత్రిక పెట్టి తల్లిదండ్రుల కాళ్లకు నమస్కరించిఆలయాల్లో పత్రికలు పెట్టి పూజలు చేసిన అనంతరం జగ్గారెడ్డి దంపతులు రామ్ నగర్ లోని తమ ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తూర్పు భరత్ సాయిరెడ్డి తమ తాత- నానమ్మ చిత్రపటానికి నమస్కరించి, పెళ్లి పత్రికను ఫోటో వద్ద పెట్టారు. ఆ తర్వాత ఇంట్లోని పూజా మందిరంలో దేవతా విగ్రహాలకు నమస్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లిదండ్రుల కాళ్లకు నమస్కరించి తూర్పు భరత్ సాయి రెడ్డి వాళ్ల ఆశీస్సులు అందుకున్నారు

నవంబర్ 15న హలో రైతన్న చలో నల్గొండ

-ఏఐకేఎస్ 36వ అఖిల భారత జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

-రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు

-సంగారెడ్డిలో రైతు సంఘం బైక్ ర్యాలీ

సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి :నల్లగొండ పట్టణంలో నవంబర్ 15 నుండి 18 వరకు జరిగే 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ.. మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ నుండి ఐలమ్మ విగ్రహం వరకు బైక్ ర్యాలీ చేశారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ.. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమెరికాలో కుదుర్చుకున్న స్వేచ్ఛ వ్యాపార ఒప్పందాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం రైతులకు మద్దతు ధర ఇవ్వాలని మద్దతు ధర చట్టం తేవాలని అన్నారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు 6 వేలు పెన్షన్ ఇవ్వాలని, సహకార సంఘాలను బలోపేతం చేయాలని, కౌలు రైతులను ఆదుకోవాలని అన్నారు. కరువు వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని, రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని, కార్పొరేట్ వ్యవసాయం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సాయిలు, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లా రెడ్డి, విట్టల్, శ్రీనివాస్, అశోక్, శేఖర్, యాదగౌడ్, బాలరాజ్ పాల్గొన్నారు.

మన దేశ భవిష్యత్తును నిర్దేశించేది భారత రాజ్యాంగమే







బహుజన బతుకుల ఆశయ లక్ష్యంగానే పనిచేసే సిద్ధాంతంతో ముందుకు నడిచే మార్గం చూపుదాం

సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 10 నవంబర్ 2026

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తెలంగాణ రాష్ట్రం ఎ నరోత్తం చేతుల మీదుగా కరపత్రం విడుదల చేశారు

బహుజనుల ఐక్యత వర్ధిల్లాలి అన్నారు

భారత రాజ్యాంగం బహుజనుల ఐక్యతకే సంగారెడ్డి జిల్లా అంబేద్కర్ భవ లో జిల్లా సదస్సు 8 డిసెంబర్ 2026 రోజు జరగనుంది

మన దేశ ప్రజల ఉద్దేశాలను ముందుకు తెచ్చిన మహానుభావుడు బహుజనులందరికీ హక్కులు కల్పించిన మరో మహనీయుడు ఎవరైనా ఉన్నారంటే అంబేద్కర్ దేశ ప్రజలందరికీ బంగారు బతుకు ఆశా కిరణంగా వెలిగిన మహానుభావుడు ప్రజలందరికీ చేతుల్లో ఓటు హక్కు అనే ఆయుధాన్ని తయారుచేసి ఎవరి మార్గాన్ని వారు ఎన్నుకునే విధంగా రిజర్వేషన్లు కల్పించిన మహానుభావుడు అని అన్నారు బహుజన సాహిత్య అకాడమీ మరియు బహుజన చైతన్య సమితి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం బహుజనుల ఐక్యత అనే అంశంపై డిసెంబర్ 8వ తేదీల్లో సంగారెడ్డి జిల్లా కేంద్రం అంబేద్కర్ భవన్లో జరగబోయే కరపత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సమక్షంలో నేడు ఆవిష్కరించడం జరిగింది

ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ్రాట్ గోవర్ధన్ బహుజన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రారం దేవదాస్ రాహుల్ కుమార్ రాజేందర్ జర్నలిస్టు ఎస్ రాజు బహుజన నాయకులు దొబ్బల శ్రీనివాస్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

పార్థివ దేహానికి నివాళులర్పించిన అర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై. నరోత్తం





సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఎస్ రాజు 10 నవంబర్ 2026కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామం లో బిఆర్ఎస్ నాయకులు బాస్కర్ గారి తల్లీ మరణించిన విషయం తెలిసి,మరియు అదే గ్రామంలో డప్పు సుమన్ తండ్రి సురేష్ మరణించిన విషయం తెలిసి,మరియు జహీరాబాద్ మండలం మన్నాపూర్ గ్రామం లో మొగుడంపల్లి గ్రామం బి ఆర్ఎస్ నాయకులు యస్. గోపాల్ అక్క కుమారుడు మరణించిన విషయం తెలిసి ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై. నరోత్తం గారు ఈ రోజు వారి నివాసాలకు వెళ్లి పార్థివదేహాలకు నివాళాలు అర్పించి,వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్తించారు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు,పార్థి దేహానికి నివాళు లర్పించిన వారిలో గ్రామం సర్పంచ్ హరిసింగ్, మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సుభాష్,వై.తరుణ్,యం. మల్లేశం,చెంగల్ జైపాల్,యం. డి.సలీమ్,యస్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు